# పోలింగ్‌కు గట్టి భద్రత

◆ ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి

పెబ్బేరు, నవంబర్ 30: గురువారం నాటి శాసనసభ ఎన్నికల పోలింగుకు జిల్లాలో గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ రక్షిత కే. మూర్తి తెలిపారు. మొత్తం పెబ్బేరులోని పోలింగు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక పోలీసులకు తగు సూచనలిచ్చారు. జిల్లాలో ప్రశాంతంగా పోలింగు జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

***పోలింగ్ కేంద్రాల సందర్శన***

గోపాల్‌పేట, నవంబర్ 30: గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఆయా గ్రామాల్లోని ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం 7 గంటలకల్లా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. నడవలేని వృద్ధులకు వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు గోపాల్‌పేట మండలంలో 33, రేవల్లి మండలంలో 16 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గోపాల్‌పేట, పొల్కెపహాడ్, బుద్దారం పోలింగ్ కేంద్రాలను వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డి, ఆయన కూతురు తేజశ్విని, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, సందర్శించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిని గమనించారు.

ఎలాంటి అలజడులు లేకుండా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాతంగా ముగియడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును విధిగా, బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు.



ఖిల్లా: ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి నింజన్‌రెడ్డి



గోపాల్ పేట: పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




ఓటు హక్కును వినియోగించుకుంటున్న అప్పాపూర్ సర్పంచ్ గురువయ్య

## నల్లమలలో ఓటుహక్కు వినియోగించుకున్న ఆదివాసీలు

◆ అభినందనలు తెలియజేసిన కలెక్టర్

అచ్చంపేట, నవంబర్ 30: నల్లమల అటవీప్రాంతంలో జీవనం సాగిస్తున్న ఆదివాసీ చెంచు గిరిజనులు తొలిసారి ఓటుహక్కును వినియోగించుకున్నారు. అటవీప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసిలకు వారి పెంటల్లోనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదివాసీలు స్వచ్ఛందంగా ఉన్న పెంటలోనే ఓటును వేసుకునేవిధంగా కలెక్టర్ ఉదయ్‌కుమార్ ప్రత్యేకచొరవ తీసుకున్నారు. నల్లమలలో ఏర్పాటు చేసిన 9 పోలింగ్ కేంద్రాల్లో 250మంది ఓటర్లు 75శాతం మంది ఓటుహక్కు వినియోగించుకోవడంపై కలెక్టర్ ఉదయ్‌కుమార్ చెంచులకు ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో ఓటు వేసేందుకు 25కిలో మీటర్ల వరకు కాలినడకన వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేవారు. దీంతో చెంచులు పూర్తిస్థాయిలో ఓటు హక్కును వినియోగించుకునేవారు కాదు. లింగాల మండలంలో ఏడు, అమ్రాబాద్ మండలంలో రెండు కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా.. చెంచు ఓటర్లు ఉత్సాహంగా ఓటును సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ చెంచు ఓటర్లందరూ ఓటుహక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు. అందుకు ఎన్నికల సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులను తాత్కాలికంగా ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియ రికార్డు చేయించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెంచుపెంటల్లో తొలిసారి ఏర్పాటు చేసిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల సిబ్బంది, ఓటుహక్కు వినియోగించుకున్న చెంచు ఓటర్లను అభినందించారు.



పెబ్బేరు: ఓటింగ్ సరళిని స్థానికులతో తెలుసుకుంటున్న మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు తేజశ్విని



పెబ్బేరు: పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి



మల్లాపూర్ పోలింగ్ కేంద్రంలో ఓటుకోసం నిలబడిన చెంచులు

## భక్తిశ్రద్ధలతో మైసిగండి మైసమ్మ ఉత్సవాలు

కడ్తాల్, నవంబర్ 30: ప్రసిద్ధిగాంచిన మైసిగండి మైసమ్మతల్లి జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం నాలుగోరోజు అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో స్నేహలత, ట్రస్ట్ చైర్మన్ శిరోలీపంతూనాయక్, ఆలయ నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, ఆలయ సిబ్బంది యాదగిరిస్వామి, బోడియానాయక్, కృష్ణ, రాములు, చంద్రయ్య, దేవేందర్, హర్షవర్ధన్, వెంకటేశ్, విజయ్, మహేశ్, శ్రీనివాస్, రామకృష్ణ, బీబీచారి, భక్తులు పాల్గొన్నారు.



మైసమ్మ తల్లిని దర్శించుకుంటున్న భక్తులు

## మొరాయించిన ఈవీఎంలు

తిమ్మాజిపేట, నవంబర్ 30: మండలంలో ఆయా గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించాయి. మారేపల్లిలో 36వ బూత్‌లో మాక్ పోలింగ్ అనంతరం ఈవీఎంలు మొరాయించడంతో దాదాపు గంటన్నర ఆలస్యంగా పోలింగ్ మొదలైంది. దీంతో ఓటర్లు ఓటు వేసేందుకు నిరీక్షించారు. ఆవంచలో కొంత ఓటింగ్ జరిగిన తర్వాత 8వ బూత్‌లో ఈవీఎం మొరాయించింది. దీంతో గంటసేపు పోలింగ్‌ను నిలిపివేశారు. బుద్దసముద్రంలో ఈవీఎంపై ఒక పార్టీ గుర్తుపై ఇంక్ అంటించారని ఆందోళన చేశారు. అయితే అది సంతకాలు రాని వారు వేలిముద్ర వేయడం వల్ల వచ్చిందని అధికారులు నచ్చజెప్పారు. దీంతో కొంత సేపటి తర్వాత పోలింగ్ కొనసాగింది. తిమ్మాజిపేట, బండమీదితండా, ఆర్‌సీతండా తదితర గ్రామాల్లో కొంతసేపు ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు.

## 4న ఉచిత కంటి వైద్యశిబిరం

నాగర్‌కర్నూల్‌టౌన్, నవంబర్ 30: జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా దవాఖానలో ఈనెల 4వ తేదీన ఉదయం 9గంటలకు ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆఫ్తాలమిక్ ఆఫీసర్ శివారెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి క్యాటరాక్ట్ పొరగల వారిని ప్రత్యేక అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని ఏనుగొండలోని లయన్ రాంరెడ్డి కంటి దవాఖానకు తరలించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

PLOT FOR SALE
★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

B.Ed Seats available for low fee
VENKATA SAI COLLEGE
Devarakadra
9014633902

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794